## పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్‌రూం తీసుకున్న



సికింద్రాబాద్, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ వల్ల సొంతింటి కల నెరవేరింది. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తాము జన్మజన్మలా రుణపడి ఉంటాం. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పేదలకు డబుల్ బెడ్ రూంలు నిర్మించి, ఇంటికి పెద్ద కొడుకులా తమ సొంత ఇంటి కలను నెరవేర్చారు. గత 30 ఏళ్లుగా సికింద్రాబాద్ పార్సీగుట్ట లోనే కిరాయికి ఉంటున్నాం. అలాంటిది మాకు సీఎం కేసీఆర్ జవహర్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం కేటాయించి మా సొంతింటి కలను నెరవేర్చారు. ఒక రూపాయి ఖర్చు లేకుండా తమకు డబుల్ ఇళ్లను ఉచితంగా కేటాయించడంపై ఆనందంగా ఉంది. అలాగే మంత్రి కేటీఆర్‌కు,సికింద్రాబాద్ ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. మళ్లీ మూడోసారి కూడా కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణలో రావాలి. అలాగే పద్మారావును మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం. – జలజాక్షి, పార్సీగుట్ట



ఆశీర్వదించు: తొలిరోజు ప్రచారంలో భాగంగా ఓటును అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్



పద్మారావుకు మద్దతుగా కొలాటం ఆడుతూ ప్రచారం చేస్తున్న మహిళలు



నెత్తిన బోనం పెట్టుకొని కోలాటం ఆడుతూ ప్రచారం



సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్ చిత్రపటాన్ని చూపిస్తూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రచారం చేస్తున్న మహిళలు



ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్‌లో ప్రజలతో కరచాలనం చేసి ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు



డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ

# కలిసొచ్చిన..పార్సీగుట్ట

**బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

- **ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**
- **కొట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి**
- **భారీ ఆధిక్యతతో మరోసారి విజయం ఖాయం**



ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న పద్మారావు



ప్రచారంలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ, పార్టీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 16: భారీ ఆధిక్యతతో మరోసారి విజయం ఖాయమని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం కలిసొచ్చే పార్సీగుట్ట నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించారు. తన విజయంతో పాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్ స్పష్టం చేశారు. యాభై ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొన్న ఎన్నో ఇబ్బందులకు తాము పరిష్కారాన్ని చూపామని పేర్కొన్నారు. తుకారాంగేట్ ఆర్‌యూబీ నిర్మాణం, సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, వివిధ ప్రాంతాల్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణం, కుట్టి వెల్లోడీ ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణం, లాలాపేట, అడ్డగుట్టల్లో నూతన ఆసుపత్రి భవనాల నిర్మాణం, లాలాపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం, మంచినీటి ఎద్దడి నివారణ, సీవరేజ్ సమస్యల పరిష్కారం, నాలా వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల నివారణ వంటి వివిధ అంశాలన్నీ పరిష్కరించామని వివరించారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తమ పనితీరు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించి తమకే ఓటు వేయాలని కోరారు. పలు బస్తీల సంక్షేమ సంఘాల నేతలు, కులసంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ పద్మారావును అభినందించారు. ఈ కార్యక్రకమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కిశోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్రగౌడ్ పాల్గొన్నారు.





బోనాలు, కోలాటంతో సందడి చేస్తున్న మహిళలు, పద్మారావు తన ప్రచారాన్ని ప్రారంభించడంతో భారీ సంఖ్యల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

## భారీ ఆధిక్యతతో పజ్జన్న విజయం ఖాయం

అడ్డగుట్ట, అక్టోబర్ 16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ బౌద్ధనగర్‌లో నిర్వహించిన మొదటి రోజు పాదయాత్రకు అడ్డగుట్ట నుంచి స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మూడోసారి విజయాన్ని అందిస్తాయని ఆమె తెలిపారు. గతంలో కంటే భారీ మెజార్టీతో పద్మారావును గెలిపించుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, పార్టీశ్రేణులు నక్కమధు, శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, వడ్డెర ఎల్లయ్య, పొన్నాల రాజు, వడ్లూరి రవి, మహ్మద్, గౌస్, నర్సింగ్, గోపి, వసంత తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట నుంచి ఎన్నిక ప్రచారానికి వెళ్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, పార్టీశ్రేణులు